# 20

# బుద్ధి పూర్వకంగా చేసే పాపమునుబట్టి జాగ్రత్త!

## (10:26-31)

ఇంతకు ముందు హెబ్రీయులకు 6:4-8లో గ్రంథకర్త విశ్వాసహీనత, దాని పర్యవసానాలను గురించి చెప్పాడు. హెబ్రీయులకు 10:26-31 మరలా ఇదే చెప్తున్నాడు. అయితే, ఈసారి అతడు విభిన్నంగా చెప్తున్నాడు ఈ మాటలను గమనించండి. "*బుద్ధి పూర్వకముగా* పాపము చేసినయెడల ..." (10:26ఎ; నొక్కి చెప్పింది నాది). ఈ పాఠమునకు "బుద్ధి పూర్వకంగా చేసే పాపములను బట్టి జాగ్రత్త!" అను పేరును ఇస్తున్నాను.

### "బుద్ధిపూర్వక పాపమునకు" నిర్వచనం

కథోలిక్ సంఘము పాపమును రెండు రకాలుగా చెప్తుంది: "మర్త్యమైనది" మరియు "క్షమింపదగ్గది." ఈ రెంటిలో మర్త్యమైన పాపం మరణాంతకరమైనది. సాధారణంగా మనకు పాపమంటే పాపమే. ఇందులో – పెద్ద పాపం – చిన్న పాపం అంటూ ఏదీ లేదు, ఏదైనా పాపమే. దాన్నే ఒప్పుకోకపోతే, అది మన ఆత్మను నశింపజేస్తుంది. అదే సమయంలో ఉద్దేశపూర్వక పాపం మరియు అజాగ్రత్తవలనైన పాపంనకు మధ్యగల భేదమును గుర్తించాలి.

ఉద్దేశ పూర్వక పాపం అంటే ఏమిటి? మొదటిగా ఇది *తెలిసి* చేసిన పాపము. "మనం ఉద్దేశ పూర్వకముగా పాపం చేస్తే" అని NIVలో ఉంది. NASBలో ఇది "బుద్ధిపూర్వకముగా" అని ఇయ్యబడితే, "ఉద్దేశ పూర్వకముగా" అని NIVలో ఇయ్యబడింది. గ్రీకులో వాక్యంలోని మొదటి మాటకు మరింత ఒత్తిడి యియ్యబడింది. మన వాక్య భాగం ప్రకారం, "సత్యమును గూర్చి అనుభవజ్ఞానము పొందినవారు" (26బి వ.). బుద్ధిపూర్వకముగా పాపం చేస్తారు. పాపం గురించి, దాని విస్మరించి, పాపములోనే యుంటూ. ఇది దేవునికి ఉద్దేశపూర్వకముగానే అవిధేయత చూపడం. ఇటువంటి పాపం పాత నిబంధనలో "దురభిమాన పాపము"గా పిలువబడింది (చూడు కీర్తనలు 19:13).

దీనికిగల ఇంగ్లీషు పదం "willful" దీనికి "పూర్తి చిత్తము" "full of will" అని అర్థము – అంటే, ఒక వ్యక్తి యొక్క స్వచిత్తము, తన చిత్తమే ఉండాలన్న భావన. పాపం విషయంలో, దేవుని చిత్తం కంటే, ఆ వ్యక్తి తన స్వచిత్తమే సరైనదని భావిస్తాడు. "నా చిత్తముకాదు, నీ చిత్తమే జరుగనిమ్ము" (లూకా 22:42) అని చెప్పడం కంటే, "నీ చిత్తము కాదు, నా చిత్తమే జరగాలి!" అని అతను భావిస్తాడు.

దేవుడు మనుష్యులను స్వేచ్ఛా చిత్తంగలవారినిగా సృజించాడు కాబట్టి అనేక పాపములు ఉద్దేశపూర్వకమైనవని వాదిస్తారు. ఇక్కడ వివరించబడిన ప్రకారం, బుద్ధి పూర్వక పాపం ఒక్కసారి జరిగేది కాదు గాని ఎప్పుడూ జరుగుతుండేది. వాక్యంలోని మొదటి పదం గ్రీకు క్రియ, వర్తమాన కాలంలో పేర్కొనబడింది. కాబట్టి ఇది *జరుగుతున్న కార్యం*. NASB తర్జుమాలో ఈ వర్తమాన కాల పద ప్రయోగం చేయబడింది: "*బుద్ధిపూర్వకముగా పాపము చేస్తున్నయెడల*" (నొక్కి చెప్పింది నాది). అయితే, NIVలో "*ఉద్దేశ పూర్వకముగా పాపము*

చేస్తున్న యెడల" అని వ్రాయబడింది. దేవుని చిత్తమునకు వ్యతిరేకంగా ఒక ప్రత్యేక పాపము అన్నది ఇక్కడ భావన కాదు.

ఇప్పటివరకు చెప్పబడిన దాని ప్రకారం, గలతీయులకు 5:19–21లోని జాబితావలె ఒక వ్యక్తి తన పాపముల చిట్టా తయారు చేసి అందులో "తెలిసి చేసినవి" మరియు "తెలియక చేసినవి" అని వ్రాసుకొ వీలులేదు. ఒక పాపము ఉద్దేశపూర్వకమైనదని చెప్పుటకు *ఏం జరిగిందన్నది* గాకుండా *ఎలా జరిగిందన్న* విషయాన్ని చూస్తారు. తిరుగుబాటు హృదయం యొక్క ప్రతిఫలమే ఉద్దేశపూర్వక పాపం.

**ఉద్దేశ పూర్వక పాపం యొక్క ప్రమాదాలు**

ఉద్దేశ పూర్వకంగా పాపం చేయడం గురించి మనం ఎందుకు దృష్టించాలి? ఉద్దేశపూర్వక పాపముల ప్రమాదాలను గురించి 10వ అధ్యాయం చివరి భాగం చెప్తుంది.

### 1. దేవుడు అవమానించబడతాడు

మన వాక్యభాగం చివరి వచనాలను చూడండి. ఉద్దేశపూర్వక పాపం జీవముగల మన దేవునికి అవమానకరమైనది (29, 31 వచనాలు). "... యెవడైనను సాహసించి పాపము చేసినయెడల వాడు యెహోవాను తృణీకరించినవాడగును గనుక అట్టివాడు నిశ్చయముగా జనులలో నుండకుండ కొట్టివేయబడును" (సంఖ్యాకాండము 15:30) అని పాత నిబంధనలో వ్రాయబడియుంది.

### 2. క్రీస్తుని త్యాగం తిరస్కరించబడుతుంది

ఉద్దేశపూర్వకముగా పాపం చేయడమంటే యేసుని త్యాగమును తిరస్కరించడమే (26 వ.; 29 వ. కూడ చూడు). "మనకున్నది ఒకే ఒక అర్థవంతమైన అర్పణ. ఒకడు దాన్ని తిరస్కరిస్తే, అతనికి సహాయపడేందుకు మరే అర్పణ ఇక లేదు."[1]

### 3. స్థిరపరచబడిన రక్షణ

దీన్నిబట్టి ఉద్దేశపూర్వక పాపం ఆత్మీయంగా హాని చేస్తుంది (26–31 వచనాలు). మన వాక్య భాగంలోని వాక్యములు ద్వితీయోపదేశకాండం 32లోని మోషే కీర్తనలోనివి. ప్రాథమికంగా ఇది దేవుని శతృవులను గురించినవి; కానీ దేవుని తీర్పునుండి ఆయన ప్రజలు అతీతులు కారని ఈ వాక్యభాగం చెప్తుంది. అలాగే క్రైస్తవులు అందుకు అతీతులు కారు.

"ఉద్దేశ పూర్వక పాపమును నేను ఒప్పుకుంటే నేను క్షమించబడతానా" అని ఒకరు అడుగవచ్చు. ఉద్దశ పూర్వక పాపం ప్రమాదకరమైనది కాబట్టి పశ్చాత్తాపము అవసరం. ఉద్దేశపూర్వకంగా పాపం చేసినప్పుడు; నా మనస్సాక్షి గద్దిస్తుంది, "దేవా నన్ను క్షమించు, నేను ఒప్పుకుంటున్నాను, నన్ను క్షమించు" అని అంటాను. అందరూ ఇలా అనరు, ప్రత్యేకించి అందులో కొనసాగేవారు. ఒక వ్యక్తి దేవుని తిరస్కరించడంలో కొనసాగుతున్నట్లయితే, పశ్చాత్తాపంతో దేవుని ఎదుట సాగిలపడడానికి అతడు ఎలా వినయ మనస్సుగలవాడై యుండును?

## ముగింపు

ఈ పాఠములో ఉద్దేశపూర్వక పాపం మరియు తెలియక చేసిన పాపమునకు మధ్య భేదమును చూపించదలిచాను. నేను దాన్ని బలపర్చడం లేదు. ఒక వ్యక్తి ఉద్దేశపూర్వక పాపం ఎలా చేయగలడు? పాపమును తీవ్రంగా పరిగణించకపోవడం వలన! పొరపాటున చేసిన పాపమును సరిదిద్దుకోకపోతే, అది ఉద్దేశపూర్వక పాపముగా మారుతుంది. కొన్ని వచనముల తరువాత గ్రంథకర్త తన పాఠకులపై విశ్వాసాన్ని చూపిస్తున్నాడు (39 వ.). మన వాక్యభాగంలోని దుఃఖకర స్థితిలోకి వారింకను నెట్టివేయబడలేదు. అయితే వారు అదే దారిలో కొనసాగితే వారి పరిస్థితి అదేనన్నది అతడు చెప్పదల్చిన విషయం. ఇప్పుడు మన హృదయాలను పరీక్షించుకుందము: పశ్చాత్తాపపడకుండా ఉన్న పాపం ఏదైనా మన జీవితంలో ఉందా? ఉంటే, ఆయన యొద్దకు వచ్చి పశ్చాత్తాపపడుటకు దేవుడు మనకు సహాయం చేయును గాక!

---

సూచన

[1]J. D. Thomas, *Hebrews and James,* The Way of Truth: Message of the New Testament series (Abilene, Tex.: ACU Press, 1989), 50.